www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 11 డిసెంబర్ 2022

శ్రీవారి క్షేత్రాన్ని కప్పేసిన మంచు

మాండూస్ బీభత్సం

- అటు చలిగాలులు.. ఇటు జోరువాన
- నీట మునిగిన పంట పొలాలు
- తిరుమలలో నిండుకున్న జలాశయాలు
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు

ప్రజాశక్తి- తిరుమల, తిరుపతి టౌన్: ఒకవైపు మాండూస్ తుపాన్, మరోవైపు భారీవర్షాలతో తిరుమల వర్షాలతో అతలాకుతలం అవుతోంది. ఎడతెరిపిలేని వానలతో జలాశయాలు జలకళతో కళకళలాడుతున్నాయి. మాండూస్ తుపాన్ ఎఫెక్ట్‌తో గత రెండు రోజులుగా శేషాచల కొండల్లో కురుస్తున్న వర్షాలకు తిరుమలలోని జలశయా లకు జలకల సంతరించుకుంది. నిన్న ఉదయం నుంచి ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షానికి తిరుమలలోని పాపవినాశనం డ్యాం పూర్తిగా నిండిపోగా..గోగర్భం డ్యాంలో 90శాతంకీ పైగా నీరు చేరింది. నిన్న ఉదయం నుంచి సప్తగిరులపై కురుస్తున్న వర్షానికి.. ఎగువ అటవీ ప్రాంతం నుంచి భారీగా నీరు జలశాయాలలోకి చేరుకోవడంతో జంట జలాశయలైన కుమారధార, పసుపుధారలతో పాటు పాపవినాశనం డ్యాంలోకి భారీగా వరద నీరు చేరింది. ఇంకా కుడా ఎగువప్రాంతం నుంచి డ్యాంలలోకి వరదనీరు వస్తూ ఉండడంతో అప్రమత్తమైన టీటీడి అధికారులు పాపవినాశనం డ్యాంలో ఒక్క గేట్‌ను ఇంచ్ మేర ఎత్తివేసి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలేశారు. ఈ నీరంతా కడప జిల్లా కుక్కలదొడ్డి వైపు వున్న అటవీ ప్రాంతంలోకి వెళ్ళనుండడంతో ముందుగానే వాటర్‌వర్క్స్ అధికారులు కడప జిల్లా నీటిపారుదల శాఖాధికారులతో పాటు ఈ నీరు ప్రవహించే వైపు నివాసం వుండే ప్రజలను అప్రమత్తం చేశారు. 16లక్షల గ్యాలన్ల నీటిని ప్రస్తుతం విడుదల చేశామని.. ఇన్‌ఫ్లో ఎక్కువైతే మరింత నీటిని విడుదల చేస్తామని ఎస్‌ఈ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. జంట జలాశయాలైన కుమారధార, పసుపుధారలతో పాటు ఆకాశగంగ జలాశయాలు కూడా నిండి వాటర్ ఓవర్‌ఫ్లో అవుతోంది. గోగర్భం డ్యాం దాదాపుగా నిండిపోతోందని, డ్యాం పూర్తిగా నిండగానే గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేస్తామంటున్నారు అధికారులు. భారీ వర్షాల నేపథ్యంలో తిరుమల కొండలపై తిరిగే భక్తులు జాగ్రత్తగా వుండాలని అధికారులు సూచిస్తున్నారు.

నాయుడుపేటలో నీట మునిగిన పేదల గుడిసెలు

గోగర్భం డ్యాం నుంచి అంగుళం మేర గేట్లను ఎత్తి నీటి విడుదల చేసిన టిటిడి

శ్రీవారి క్షేత్రాన్ని కప్పేసిన మంచు దుప్పట్లు

తిరుమల శ్రీవారి క్షేత్రంలో మంచు దుప్పట్లు కమ్మేసింది. మాండౌస్ తుఫాన్ ప్రభావం దాదాపు రెండు రోజుల పాటు పడిన వర్షానికి తిరుమలలో శనివారం మంచు సోయగాలు నేలకొంది..చలి తీవ్రత అధికంగా పెరగడంతో శ్రీవారి భక్తులు వణికిపోతున్నారు..శ్రీవారి ఆలయం ముందు స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు పరుగులు తీస్తున్నారు.. వృద్ధులు,చంటి పిల్లల గల భక్తులు గదుల నుంచి వచ్చే పరిస్థితి లేకపోలేదు..పొగ మంచు కారణంగా వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో శ్రీవారి కొండ ఆహ్లాదకరమైన వాతావరణం సంతరించుకుంది..

తిరుపతిలో స్తంభించిన జనజీవనం..

భారీవర్షాలు తిరుపతి నగరంలో జనజీవనం స్తంభించిపోయింది. రాత్రంతా అతివేగంగా వీచిన గాలులు, భారీ వర్షంతో నగరంలో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు విరిగిపడగా భారీ వక్షాలు కూలిపోయాయి. నగరంలోని పలు ప్రాంతాలు వరదనీటితో మునిగిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నగరంలోని ప్రధాన కూడళ్ళు, కాలనీలలో వరద నీటితో నిండిపోయాయి.

లక్ష్మీపురం కూడలి, రామానుజం కూడలి, తూర్పు పోలీస్ స్టేషన్ అండర్ బ్రిడ్జి, బాలాజీకాలనీ అండర్ బ్రిడ్జి, దొడ్డాపురం వీధితో పాటు పలు ప్రాంతాలలో వరదనీరు చేరాయి. లక్ష్మీపురం కూడలిలో చెట్టు కూలి కారు ధ్వంసం అయింది. దొడ్డాపురం వీధిలో పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాల విరిగిపడ్డాయి. జై భీమ్ నగర్ కాలనీలో ఇళ్ళల్లోకి వరదనీరు చేరింది. 12వ డివిజన్ పలుప్రాంతాలలో వరదనీటితో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలో గల కెబిఆర్ నగర్‌లోని చేన్నాయిగుంట ఒరవ కాలువ పొంగిపొర్లడంతో పరిసరాల్లోని ఇళ్లలోకి వర్షపునీరు చేరింది.

పరవళ్లు తొక్కుతున్న కైవల్య నది

వెంకటగిరి నియోజకవర్గంలో మాండూస్ తుపాను ప్రభావం వల్ల రెండ్రోజులు కురుస్తున్న వర్షాల కారణంగా.. కైవల్య నది పరవళ్లు తొక్కుతోంది.

ఓజిలి మండల పరిధిలోని కర్రబొల్లోలు, పున్నెపల్లి ప్రాంతంలో ఉన్న మామిడి కాలువ నది, ఉప్పు కాలవ ఉప్పొంగి రహదారి మీద వరద నీరు ప్రవహించింది. మానమాల నుండి వెంకటరెడ్డిపాలెం వెళ్లే ప్రధానరహదారిలో వరద నీరునీటి ఉధృతి అధికంగా ఉండడంతో రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యల్లో భాగంగా వాహనాలు వెళ్లకుండా తహశీల్దార్ డి.లాజరాస్, ఎస్‌ఐ దారం ఆదిలక్ష్మి తమ సిబ్బందితో రహదాలకు ఇరువైపులా ముళ్ళ కంచి ఏర్పాటు చేశారు. దీంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా వరినాట్లు వేసుకున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

వర్షానికి నీటమునిగిన 350 ఎకరాల పంట

నాయుడుపేట మండలంలోని వెంగమాంబపురం, పండ్లూరు, కలిపేడు గ్రామాలలో 350 ఎకరాల పంట నీట మునిగింది. వరద నీరు తగ్గిన తరువాత మరోసారి పంట నష్టం పరిశీలించనున్నట్లు ఏఓ జోగి గణేష్ తెలిపారు. భారీ వర్షం కారణంగా నాయుడుపేట లోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు నానాఇబ్బందులు పడ్డారు. వీరిని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ ఏ.రాజేంద్ర సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతి ఏర్పాటు చేశారు.

బివిన్‌కండ్రిగలో తెగిన చెరువు కట్ట

పుత్తూరులో బాధితులను పరామర్శిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు పట్టణంలోని రామానాయుడు కాలనీలో తుపాన్ కారణంగా కూలిన ఇళ్లలను మంత్రి రోజా పరిశీలించారు. అనంతరం రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యంతో పాటు రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే రూరల్ మండలంలోని తడకు పంచాయతీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జిను, సిరిరాజుపాలెం పంచాయతీ దళితవాడలోని అండర్ బ్రిడ్జిలో వర్షపు నీరు నిలిచి ఉండటాన్ని పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

కోట మండలంలో రెండురోజులు కురిసిన వర్షాలకు మండలంలో 2700 ఎకరాల విస్తీర్ణంలోని వరిపంట పొలాలు పూర్తిగా నీటి మునిగాయి. 1181 ఎకరాల విస్తీర్ణంలో వరి నారుమడులు ప్రస్తుతం నీటమునిగాయని మండల వ్యవసాయ అధికారులు నిరంజన్ కుమార్ తెలిపారు. శ్యామ సుందరపురం గ్రామంలో భారీవర్షాలకు కొప్పుశెట్టి రామకష్ణకు చెందిన పూరిగుడిసె కుప్పు కూలింది. అధికారులు బాధితుడ్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు.

వరదయ్యపాలెం మండలం గోవర్ధనపురం సున్నపుకాలువలో వరద నీటిప్రవాహ ఉధృతిగా మారడంతో రాకపోకలు స్తంభించాయి. స్థానికుల రాకపోకలకు ట్రాక్టర్ వసతి కల్పించాలని విన్నవించినా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

వరదయ్యపాలెంలో వరద ఉధృతి

జిల్లా వ్యాప్తంగా వర్షపాతం

తిరుపతి టౌన్: రెండ రోజుల నుంచి తుపాను కారణంగా వర్షాలు కురవడంతో తిరుపతి జిల్లాలోని కెవిబిపురంలో 253.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఓజిలి 243.9, బిఎన్ కండ్రిగ 221.4, నాయుడుపేట 220.4, కోట 212.8, బాలయ్యపల్లి 208.2, వాకాడు 205.0, శ్రీకాళహస్తి 198.8, గూడూరు 195.4, చిల్లకూరు 193.6, వరదయ్యపాలెం 168.8, పెళ్లకూరు 168.0, సూళ్లూరుపేట 159.4, వెంకటగిరి 158.2, నారాయణవనం 148.4, దొరవారిసత్రం 146.6, ఏర్పేడు 145.4, దక్కిలి 140.8, పుత్తూరు 138.8, సత్యవేడు 134.0, వడమాలపేట 123.8, తడ 114.8, పిచ్చాటూరు 111.2, తిరుపతి అర్బన్ 106.4, రేణిగుంట 98.8, రామచంద్రపురం 84.4, తిరుపతిరూరల్ 82.2, నాగలాపురం 59.0, చంద్రగిరి 57.6, ఎర్రవారిపాలెం 52.6, పాకాల 50.0 చిన్న గొట్టికల్లు 29.8 వర్షపాతం నమోదైంది.

26.5 అడుగులకు చేరిన అరణియార్ నీటిమట్టం

ఇన్ ఫ్లో మరింత పెరిగే అవకాశం

ప్రజాశక్తి-పిచ్చాటూరు: జిల్లాలో అతిపెద్ద ప్రాజెక్టు అయిన ఆరణియార్ శనివారం ఉదయం 9గంటలకు 26.5 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 31 అడుగులుగా ఉంది. అరుణానది, ఏలంకాల్వల ద్వారా ఉదయం 8గంటలకు జలాశయానికి వచ్చే ఇన్‌ఫ్లో 5 వేలు గా నమోదైనట్లు ఇరిగేషన్ శాఖ వెల్లడించింది. ఈ ప్రవాహం మరింత పెరిగి మధ్యాహ్నానికి సుమారు 10వేల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే సాయంత్రానికి జలాశయం నీటి మట్టం 29 అడుగులను దాటే అవకాశం ఉంది. ఆరణియార్ పరిస్థితిని ఇప్పటికే ఆర్డీఓ, జిల్లా ఉన్నతాధికారులకు స్థానిక రెవెన్యూ అధికారులు వివరించారు. తమిళనాడు రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, ఉన్నతాధికారులకు సైతం ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తున్నారు.

ఎర్రజెండాకు వందనం..!

- నేడు, రేపు సిఐటియు జిల్లా ప్రథమ మహాసభ
- భారీ ర్యాలీ, ప్రతినిధులసభ
- ముఖ్యఅతిథిగా 'సిటు' రాష్ట్రనేత సిహెచ్ నర్సింగారావు హాజరు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: **ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో సిఐటియు తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు నేటి నుంచి రెండు రోజులు పాటు జరగనున్నాయి. రామతులసీ కళ్యాణ మండపం (దస్తగిరి నగర్ ప్రాంగణంగా నామకరణం చేశారు) ఈ మహాసభకు వేదిక కాబోతుంది. 34 మండలాలతో కూడిన తిరుపతి జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న ప్రథమ మహాసభలు ఇవి. ఉమ్మడి జిల్లాల్లో చిత్తూరు కేంద్రంగా ఏడు సంవత్సరాల కిందట మహాసభ జరిగాయి. అనంతరం నిర్మాణాన్ని రెండు భాగాలుగా చేసి చిత్తూరు,తిరుపతి కేంద్రాలుగా కొనసాగుతుంది.**

పుత్తూరులో నిర్వహించాల్సిన మహాసభలో కరోనా కారణంగా వాయిదా పడ్డాయి. కరోనా తదనంతరం నూతన జిల్లాల్లో ఈనెల 11,12తేదీల్లో (ఆది,సోమవారాల్లో) రెండురోజులు పాటు మహాసభలను ఘనంగా నిర్వహించుకోబోతున్నారు. ఈమహాసభలకు 150 పైగా ప్రతినిధులు 34 మండలాల నుంచి హాజరుకానున్నారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు రాష్ట్రఉపాధ్యక్షులు అజయ్‌కుమార్‌లు హాజరు కానున్నారు. తొలిత మహార్యాలీ ఆదివారం ఉదయం పది గంటలకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి మహాసభల వేదిక ప్రాంగణం వరకు చేరుకోనుంది. భారీ ర్యాలీలో కార్మికుల వివిధ సమస్యలపై ప్లేకార్డులు ప్రదర్శించనున్నారు. ర్యాలీలో ముందు వరుసలో కళాకారుల వివిధ కళారూపాలను ప్రదర్శించునున్నారు. అనంతరం రామ తులసికళ్యాణ మండపంలో బహిరంగసభ ప్రారంభం కానుంది. అదేరోజు నాలుగు గంటలకు యశోదనగర్‌లోని ఎంబి భవన్‌లో ప్రతినిధులసభ ప్రారంభం కానుంది.

కార్మికులకు అండగా సిఐటియు

మహాసభలు విజయవంతం చేయండి ప్రజాశక్తితో సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: పీడిత బాధిత కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా ఎర్రజెండా సిఐటియు పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. సిఐటియు తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు తిరుపతిలో ఆది, సోమవారం ఘనంగా జరగనున్నాయి. ఈనేపథ్యంలో కందారం మురళిని ప్రజాశక్తి పలకరించింది.

ప్రజాశక్తి : జిల్లాలో కార్మికవర్గం పరిస్థితి ఏమిటి..?

కందారపు మురళి: తిరుపతి జిల్లా 2022 ఏప్రిల్ 4వ తేదీన ఏర్పడింది. 22 లక్షల 18వేల మంది జనాభా ఉన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన జిల్లా ఇది. శ్రీకాళహస్తి మొదలుకొని గూడూరు వరకు పరిశ్రమలు విస్తరించి ఉంది. ఈ జిల్లాకు సత్యవేడు శ్రీ సిటీ ప్రత్యేక ఆర్థిక మండలి కీలకమైంది. 26 దేశాలకు చెందిన 105పైగా కంపెనీలు పనిచేస్తున్నాయి. మహిళలు పెద్దసంఖ్యలో పనిచేస్తున్నారు. సూళ్లూరుపేటలో శ్రీహరికోట, అపాచీ, టాటా లెదర్స్ పార్కులు తడా కేంద్రంగా ఉన్నాయి. టిటిడి, శ్రీకాళహస్తి దేవస్థానాలు ఉన్నాయి. యూనివర్సిటీలు ఉన్నాయి. జిల్లాలో పెద్దసంఖ్యలో కార్మికులు ఉన్నారు. అసంఘటితరంగ, వలస కార్మికులు ఉన్నారు. వారి హక్కుల కోసం సిఐటియు రాజీలేని పోరాటం చేస్తూనే ఉంది.

ప్రజాశక్తి: పోరాటాలు.. అనుభవాలు.. గుణపాఠాలు ..?

కందారపు మురళి: 2019 నుంచి నేటి వరకు కరోనా కాలంతో కలిసి పోరాటాల స్థితిని, అనుభవాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన అంశాలు గోచరిస్తాయి. టీటీడీ అటవీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రెండేళ్లుగా దీక్షలు చేస్తూనే ఉన్నారు. ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు. టిటిడి చరిత్రలోనే ఇది సుదీర్ఘమైన పోరాటం. ఒకే విభాగంలో పనిచేస్తున్న కార్మికులను విడగొట్టి 162 మందిని పర్మినెంట్ చేశారు. మిగిలిన రెండు వందల మంది అటవీ కార్మికుల పట్ల వివక్ష పాటించడం దారుణం. ఇదే సమస్యపై ప్రత్యక్ష పోరాటాలతో పాటు న్యాయ పోరాటాన్ని సాగిస్తాం.

ప్రజాశక్తి: పారిశ్రామికవాడలో మీ కృషి ఏంటి..?

కందారపు మురళి: కరోనాకు ముందు సెజ్ పరిసర గ్రామాల్లో సర్వే నిర్వహించాం. జిల్లా ఆఫీస్ బేరర్స్ నాలుగు రోజులపాటు గ్రామాల్లో ఉండి ప్రజలు, కార్మికుల పరిస్థితిని అధ్యయనం చేశాం. శ్రీ సిటీ స్థానికులకు 75శాతం ఉద్యోగాలు అన్న అంశాన్ని బోగస్ అని తేల్చాం. పరిశ్రమల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లాం.

ప్రజాశక్తి : టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి ఏంటి..?

కందారపు మురళి: తిరుమల తిరుపతి దేవస్థానంలో 16 వేలమంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. ఇక్కడ సిఐటియు మినహా మరోసంఘం లేదు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం మిలటెంట్ ఉద్యమాలు జరిగాయి. కొన్ని హక్కులు సాధించుకోగలిగాం. ఇంకా సాధించాల్సినది చాలా ఉంది.

ప్రజాశక్తి : జాతీయ సమ్మెల్లో మీ సంఘం భాగస్వామ్యం ఎంతవరకు..?

కందారపు మురళి: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మూడు జాతీయ సమ్మెలు జరిగాయి. కార్మికులు విస్తారంగా పాల్గొన్నారు. లక్షల కరపత్రాలు, వేల బుక్లెట్స్ పంపిణీ చేశాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు, లేబర్ కోడ్ పేరుతో కార్మిక చట్టాల సవరణ, ప్రభుత్వ రంగాల నిర్వీర్యం, మతోన్మాద చర్యలు, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసాం.

ప్రజాశక్తి: ప్రభుత్వాల నిర్బంధం పై మీ కామెంట్..?

కందారపు మురళి: ప్రభుత్వాలనిర్బంధం పెరిగింది. రాష్ట్ర పరిస్థితికి వస్తే గత ప్రభుత్వం కంటే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికి పద్ధతులు కొనసాగుతున్నాయి. కార్మిక హక్కులను పట్టించుకోవడం లేదు. న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో మొండిగా వ్యవహరిస్తుంది. ఈ సమస్యలన్నిటిపై రెండు రోజులు పాటు జరిగే మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యచరణాన్ని రూపొందిస్తాం.

సహాయక చర్యలు వేగవంతం చేయండి

ఎమ్మెల్యే భూమన

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తుపాన్ నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాండూస్ తుపాన్ సహాయక చర్యల్లో భాగంగా ఆటోనగర్, లక్ష్మీపురం కూడలి, రామానుజ కూడలి, లీలామహల్ కూడలి, కరకంబాడీ రోడ్డు తదితరప్రాంతాల్లో జరుగుతున్న పనులను, లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే, కమీషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, ఉమాఅజయ్ పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది డ్రైనేజీ పూడికను ఎప్పటికపుడు తీస్తూ వర్షపునీరు రోడ్లపైకి రాకుండా చర్యలు వేగవంతం చేయాలన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. జైభీమ్ కాలనీలో ఇళ్లలోకి వర్షపు నీరుచేరడంతో వారికి భోజన, నీటి వసతులు కల్పించారు. మూడవ వార్డు తమిళ్‌స్కూల్‌లో పునరావాసం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, తహశీల్దార్ వెంకటరమణ, డీఈలు, శానిటరి సూపర్ వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

నీట మునిగిన కాలనీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమన, కమిషనర్

జిల్లాను ముంచిన 'మాండూస్'

ప్రజాదృష్టి

ప్రజాశక్తి- తిరుపతిబ్యూరో: తిరుపతి జిల్లాలో మాండూస్ తుపాన్ బీభత్సం సృష్టించింది. జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో నదులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

స్వర్ణముఖి నదికి పెద్దఎత్తున వరద..

తుపాను ప్రభావంతో.. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భారీవర్షాలు కురుస్తున్నాయి. 200 మిల్లీమీటర్ల వర్షపాతం 10 మండలాల్లో నమోదు కాగా 150 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 126 కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఇప్పటివరకు 260మందిని మాత్రమే సురక్ష ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. భారీ వర్షాల కారణంగా రెండు గేదలు, ఆరుమేకలు మతి చెందినట్లు చెప్పారు. పంట నష్టం పై వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నట్లు వివరించారు. స్వర్ణముఖి నదికి పెద్దఎత్తున వరద వచ్చి చేరుతుండటంతో ప్రధాన రహదారిలోని కాజ్‌వేలపైకి నీరు పొంగి ప్రవహిస్తోంది. ఏర్పేడు-సదాశివపురం ప్రధాన రహదారిపై మోదుగులపాలెం సమీపంలో నది కాజ్‌వే, శ్రీకాళహస్తి- పాపానాయుడుపేట- గుడిమల్లం ప్రధాన రహదారులపై కాజ్‌వేలపై వరద పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తంభించాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం ప్రభావంతో.. శ్రీకాళహస్తీశ్వరాలయం బోసిపోయింది.

కాలంగి, మల్లిమడుగు రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత..

తిరుపతికి దాహర్తి అందిస్తున్న కళ్యాణి డాం నీటిమట్టం పెరుగుతూ ఉండడంతో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. కేవీబీపురం మండలం కాలంగి, రేణిగుంట రిజర్వాయర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు 10 గేట్లను 9 అడుగుల మేర ఎత్తి 15వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఫలితంగా దిగువన ఉన్న పూడికేపురం- రాజులకండ్రిగ మధ్య కాజ్‌వే కొట్టుకుపోయింది. శ్రీకాళహస్తి- పిచ్చాటూరు ప్రధాన రహదారిపై వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలను అధికారులు నియంత్రించారు. మల్లిమడుగు రిజర్వాయర్‌లో మూడు గేట్లు ఎత్తివేశారు. కింద ఉన్న వెదల్లాచెరువు గ్రామస్తులను సురక్ష ప్రాంతానికి తరలించారు.

తడిసి ముద్దైన తిరుమల: తిరుమలలో తుపాన్ తీవ్రప్రభావాన్ని చూపిస్తోంది. దాదాపు రెండు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి తిరుమల తడిసి ముద్దయ్యింది. తిరుమలలోని అన్ని జలాశయాలు గరిష్ఠస్థాయికి చేరుకుంటున్నాయి. పాపవినాశనం, ఆకాశగంగ, శ్రీవారి పాదాలు తీర్థాలకు వెళ్లే మార్గాలను టీటీడీ మూసేసింది. కొండపై కొన్నిప్రాంతాల్లో భారీ వక్షాలు నేలకొరిగాయి. తుపాను కారణంగా శ్రీవారి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఏపీ పర్యాటకరంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలం

మంత్రి ఆర్‌కే.రోజా

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: మన రాష్ట్రంలో పర్యాటకరంగ అభివద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ కాన్ఫరెన్స్ ద్వారా మరింతగా మెరుగైన పర్యాటక అభివద్ధి ప్రణాళిక తయారవుతుందని ఆశిస్తున్నానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శనివారం ఉదయం స్థానిక గ్రాండ్‌రిడ్జ్ హోటల్ సమావేశ మందిరంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఐటిపిఐ ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సమీకత సుస్థిర పర్యాటక ప్రణాళిక మరియు అభివద్ధి సౌత్‌జోన్ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు. వివిధరాష్ట్రాలకు చెందిన ముఖ్య పట్టణ ప్రణాళికలు / పట్టణ ప్రణాళిక డైరెక్టర్‌ల మధ్య ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటున్నందుకు చాలా సంతోషంగా ఉందని రోజా తెలిపారు. మన సంస్కతిలో ప్రతి పర్యాటకుడిని దేవుడు 'అతిథి దేవో భవ'గా పరిగణిస్తారన్నారు. రాష్ట్రంలోని టూరిజం సంబంధిత వాణిజ్య సంస్థలను నమోదు చేసేందుకు టూరిజంశాఖ కసరత్తు చేపట్టిందని 'టూరిజం ట్రేడ్ (రిజిస్ట్రేషన్ అండ్ ఫెసిలిటేషన్)-2020 ప్రారంభం ద్వారా పర్యాటక సేవా ప్రమాణాలను మెరుగుపరిచిందని వద్ధిని ప్రోత్సహించిందని, పరిశ్రమ అనుసంధానాలను ఏర్పాటు చేసిందని హోటల్‌లు, రిసార్ట్‌లు, ఎంఐసిఇ కేంద్రాలు, హోమ్‌స్టేలు, టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లు, వాటర్ స్పోర్ట్స్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ ఆపరేటర్లు నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యవక్తలు ఇంకా చాలాఅంశాలను లేవనెత్తుతారని ఖచ్చితంగా అనుకుంటున్నా అని వాటి గురించి కూలంకషంగా చర్చిస్తారన్నారు. కాన్ఫరెన్స్ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్దామని, ఐటిపిఐ సౌత్‌జోన్ కాన్ఫరెన్స్ విజయవంతం కావాలని కోరారు. ఐటిపిఐ సెక్రటరీ జనరల్ ప్రదీప్‌కుమార్, టూరిజం డిప్యూటీ సీఈవో రాముడు, రీజినల్ డైరెక్టర్ ఏపిటిడిసి రమణప్రసాద్, జిల్లా టూరిజం అధికారి రూపేంద్రనాథ్ రెడ్డి, టూరిజం డివిఎం గిరిధర్‌రెడ్డి, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కంట్రీ టౌన్ ప్లానింగ్, టూరిజం శాఖలు వారి ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు.

జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రోజా

మంచుపల్లకి కవితా సంపుటి పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణలో పాల్గొన్న మంత్రి రోజా

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: తిరుపతి పట్టణంలో శనివారం మంచుపల్లకి కవిత సంపుటి పుస్తకాన్ని మంత్రి ఆర్కే రోజా ఆవిష్కరించారు. ఈ పుస్తక రచయిత కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన డా.ఎం. ప్రభాకర్ ప్రస్తుతం గడికోట శ్రీకాంత్ రెడ్డి కో-ఆర్డినేటర్ ఫర్ లెజిస్లేచర్ అఫైర్స్, ఏపీ అమరావతిలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ రచయితకు ఇటీవలే సాహిత్యంలో తమిళనాడు హోసూరులోని ఆసియా వేదిక్ కల్చర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డి. జయప్రకాష్, కె ఎం ఆర్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ డైరెక్టర్ కేటీ ప్రసాద్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, అడ్వకేట్ రవీంద్ర, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎస్ఆర్‌కు డాక్టరేట్ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - డక్కిలి: వెంకటగిరి నియోజకవర్గం కలువాయి మండలం రామన్నగారిపల్లి గ్రామానికి చెందిన ఎస్ఎస్ఆర్ నాయుడుకి డాక్టరేట్ ప్రదానం చేశారు. దీంతో పలువురు అభినందనలు తెలిపారు. వివరాల్లోకి పోతే రామన్నగారిపల్లె గ్రామానికి చెందిన ఓ చిన్న బాలుడు వయసుతోపాటు విద్యాబుద్ధులు పెంచుకొని భారతదేశ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి [illegible] వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అంతటి సేవా కార్యక్రమాన్ని పురస్కరించుకుని బెంగళూరులో శనివారం భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారు గుర్తించి డాక్టరేట్ పురస్కారాన్ని అందించడం గొప్ప అనుభూతినిచ్చిందని ఎస్ఎస్ఆర్ నాయుడు అన్నారు.

మయూరి శ్యామ్ యాదవ్‌కు ప్రశంసాపత్రం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: రమా చారిటబుల్ ట్రస్ట్ మొలకలపూడి గ్రామం చిట్టమూరు మండలం తిరుపతి జిల్లా లో 10 వ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైంటిఫిక్ అడ్వైజర్ టు డిఫెన్స్ మినిస్టర్ ఆఫ్ ఇండియా, మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ జి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు కరోనా సమయంలోనే కాకుండా ప్రస్తుతం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న [illegible] రొటేరియన్ డాక్టర్ బి .శ్యామసుందరరావును ఆయన అభినందించారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా డాక్టర్ జి సతీష్ రెడ్డి చేతుల మీదగా ప్రసంశాపత్రం, మెడల్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ పెద్దలు కిరణ్ కుమార్, రమ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పున్నెపల్లి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల జీ(వి)తాలపై ఉక్కుపాదం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని స్థాయికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చేరడం దురదృష్టకరమని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉపాధ్యాయులకు నవంబర్ జీతాలు ఇప్పటికీ జమ కాని పరిస్థితి రాష్ట్ర ఆర్థిక స్థితికి అద్దం పడుతోందన్నారు. వేలాది ఉపాధ్యాయ కుటుంబాల్లో ఆర్థిక దిగ్బంధనం ఏర్పడిందనీ, కేవలం జీతాలపైనే జీవితాలను వెళ్లదీస్తున్న ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఇటీవలి కాలంలో ఒకటో తేదీ అంటేనే ఉద్యోగులు హడలిపోతున్నారు. గతకాలపు అప్పులు, వాటిపై చెల్లించాల్సిన వడ్డీలు, ఇల్లు గడవాలంటే జీతంపై ఆధారపడటంతో ప్రభుత్వోద్యోగి పరిస్థితి తలకిందులైందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు.

ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ఉండాలి

డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ

ప్రజాశక్తి -బాలాయపల్లి: వైద్య సిబ్బంది ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ఉండాలని డిప్యూటీ డాక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని వెంకటరెడ్డి పల్లి గ్రామ సమీపం వద్ద ఉన్న నేరేడు కాలువవద్ద ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను కారణంగా ప్రజలు అనారోగ్యానికి కురికా కుండా ఉండేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంటు వ్యాధుల వల్ల ఆసుపత్రులు వెళ్లకుండా ఉండేందుకే ముందస్తు జాగ్రత్తలతో పాటు వైద్య సలహాలు ఇవ్వాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కల్యాణ చక్రవర్తికి ఆదేశించారు. తుపాన్ వల్ల ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా చూసుకో వాల్సిన బాధ్యత తహశీల్దార్‌పై ఉందని చెప్పారు. ఆయన వెంట తహశీల్దార్ అజ్మితుల్లఖాన్, పోలీస్ శాఖ మండల శాఖ అధికారులు ఉన్నారు.

ఎటు చూసినా నీళ్లే ..!

- స్తంభించిన రాకపోకలు
- 8 గంటల పాటు నిరీక్షణ
- అవస్థలు పడ్డ ప్రయాణికులు
- ఆకలితో అలమటించిన వైనం

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి : తూర్పు మండలాలపై మాండోస్ తుపాన్ తీవ్ర ప్రభావాన్నే చూపింది. గురువారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు ఎడ తెరపిలేని వర్షం కురవడంతో వాగులు, వంకలు ఏకమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో అక్కడి ప్రజల్ని అధికారులు పునరావాస కేంద్రాలకు చేర్చారు. కాజువేలు, కల్వర్టులు, రోడ్లపై వర్షపు నీరు ఏరులై పారడంతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఏర్పేడు, తొట్టంబేడు, శ్రీకాళహస్తి రూరల్, రేణిగుంట, సత్యవేడు నియోజకవర్గంలోని బిఎన్‌కండ్రిగ, కేవీబీపురం, వరద య్యపాళెం, సత్యవేడు మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచు లక్ష్మి కాలనీ, తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి ఎస్టీ కాలనీ, ఏర్పేడు మండలంలోని చింతలపాళెం ఎస్టీ కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు వాగు పొంగి ప్రవ హించడంతో అవతలి వైపు 10 గ్రామాలకు రాకపోకలు స్తంభించి పోయాయి. ముచ్చివోలుకు వెళ్లే మార్గంలో వాగు పొంగడంతో వెంకటగిరి వైపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. చాలా గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. అక్కడక్కడా చెట్లు విరిగిపడటంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి శ్రీకాళహస్తి డివిజన్‌లో 165.9 మిల్లీ

చిట్టత్తూరు వాగులో వరద ఉధృతి

బాలాయపల్లి వద్ద కైవల్యానది నీరు ఉద్రిక్తత

మీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక గూడూరు డివిజన్‌లో 190, సూళ్లూరుపేట డివిజన్‌లో 187, తిరుపతి డివిజన్‌లో 158.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. కేవీబీపురంలో అత్యధికంగా 253 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా నాగలాపురంలో అత్యల్పంగా 59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

బాలాయపల్లి: వెంకటగిరి - గూడూరు రోడ్డు మార్గం వెంకటరెడ్డి పల్లి సమీపం వద్ద ఉన్న నేరేడు కాలువ పొంగడంతో కంటి చూపు మేర నీళ్లు నిలిచిపోయాయి. దీంతో గూడూరు రూరల్ మండలం గొల్లపల్లి ప్రాంతంలో బస్సులు నిలిచిపోవడంతో 8 గంటల పాటు ఆకలితో అలమటించారు. అనంతరం నీటి ఉద్రిక్తత తగ్గడంతో ప్రయాణికులకు రాకపోకలు కొనసాగించారు. చిన్నపాటి వర్షం వచ్చిన నేరేడు కాలువ ఉద్రిక్త వల్ల వెంకటగిరి -గూడూరుకి రాకపోకలు స్తంభించడంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఇక పోలీసులు ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. తహశీల్దార్ అజ్మితుల ఖాన్ దగ్గరుండి ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశారు. ఇక కొంతమంది ప్రయాణికులకు ఉదయం టిఫిన్ ఏర్పాటు చేశారు. రోడ్డు భవన శాఖ అధికారులు సంఘటనా స్థలంలో ఉండి ప్రయాణి కులను నీటిలో దిగకుండా వెనక్కి పంపించారు.

నేలకొరిగిన అరటి చెట్లు

రేణిగుంట: మండలంలోని కృష్ణాపురం పంచాయతీలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణాపురంలోని రైతు కృష్ణయ్య కౌలుకు తీసుకున్న ఒక ఎకరా పొలంలో తొమ్మిది వందల అరటి చెట్లు శనివారం వీచిన గాలులకు నేలకొరిగాయి. మాండూస్ తుపాన్ బీభత్సంగా అరటి తోట పూర్తిగా నష్టపోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని చంద్రయ్య కోరారు.

యుద్ధ ప్రాతిపదికన వరద నీరు తొలగింపు

రేణిగుంట: గత రెండు రోజులుగా మాండూస్ తుపాన్ నేపథ్యంలో జిల్లాలో విస్తారంగా వర్షాలు పడ్డాయి. శుక్రవారం రాత్రి భారీ వర్షాలకు రేణిగుంట మండలం తారకరామానగర్ అమర రాజా ఫ్యాక్టరీ పక్కనే ఉన్న లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ఇన్‌ఛార్జి పవిత్ర రెడ్డి సూచనలతో తారక రామానగర్ ఇన్‌చార్జ్ మన్యం శ్రీనివాసులు రెడ్డి శనివారం ఉదయం హుటాహుటిన తారకరామానగర్ చేరుకొని లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించారు. అక్కడ ఇళ్లల్లోకి వరద నీరు చేరుకోవడంతో యుద్ధప్రాతిపదికన వరద నీరును జెసిబి సాయంతో కాల్వను ఏర్పాటు చేసి నీరంతా కూడా ఇళ్లల్లోకి రాకుండా పనులు చేపట్టారు. రెండు రోజుల్లో లోతట్టు ప్రాంతాలకు వరద నీరు రాకుండా పటిష్ట చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు.

రైతులకు ఊరట

చిల్లకూరు: మండల పరిధిలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి భవాని తుపాన్ కారణంగా సలహాలు ఇచ్చారు. మాండూస్ తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంట, వేరు, శనగ పంట, మొక్కజొన్న, మినుము పెసర, రైతులకు వర్షం వలన నీరు నిలబడినట్లైతే, ఆ నీటిని వెంటనే పొలాల్లో ఉండకుండా బయటకు పంపాలన్నారు.

కుల రాజకీయాలు మాను 'రామచంద్రా'

యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ లోకేష్ యాదవ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : జనసేన పార్టీ నాయకుడు రామచంద్ర యాదవ్ కుల రాజకీయాలు చెయ్యడం మానుకోవాలనీ, యాదవ కులాన్ని అడ్డుపెట్టుకొని మంత్రి పెద్దిరెడ్డిని అప్రతిష్టపాలు చేయాలని చూస్తే సహించబోమని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ లోకేష్ యాదవ్ హెచ్చరించారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో యాదవ సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డికి, రామచంద్ర యాదవ్‌కు 'నక్కకు- నాగలోకానికి' ఉన్నంత తేడా ఉందన్నారు. ఆయన యాదవ కులాన్ని అడ్డుపెట్టుకొని నిరంతరం మంత్రి పెద్దిరెడ్డి, వైసీపీ ప్రభుత్వంపై అవాకులు, చవాకులు పేలుతుంటే యాదవులు చూస్తూ ఊరుకోరన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమిపాలైన రామచంద్ర యాదవ్, ఆయన్ను నమ్ముకున్న యాదవులను నట్టేట ముంచలేదా..? అంటూ గుర్తు చేశారు. పారిశ్రామికవేత్తగా చెప్పుకుంటున్న నువ్వు ఎక్కడ వ్యాపారాలు చేశావు..? ఎంతమంది రైతులకు మేలు చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంత పెద్ద పారిశ్రామికవేత్తో అందరికీ తెలుసనీ, ఆ విషయం ఆయన ద్వారా మేలు పొందిన రైతులనడిగితే చెబుతారని హితవుపలికారు. ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాళహస్తి పాదయాత్రకు వచ్చినప్పుడు జిల్లాలోని యాదవ సంఘాలన్నీ సన్నిధి గొల్లలను క్రమబద్ధీకరించాలంటూ పెద్దిరెడ్డి సమక్షంలో జగన్‌కు విన్నవించినట్లు గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిగా ప్రత్యేక చొరవ తీసుకొని సన్నిధి గొల్లలను క్రమబద్ధీకరించారని కొనియాడారు. యాదవ కులాన్ని, యాదవులను తన రాజకీయ పావుగా వాడుకుంటున్న రామచంద్ర యాదవ్‌ను ఎవ్వరూ నమ్మొద్దని చెప్పారు. తన ఇంటి పై తానే దాడి చేసుకుని, ఆ నేరాన్ని వైసీపీ కార్యకర్తలపై నెట్టాడన్న అనుమానం మాలో ఉందనీ, ఆ కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. రామచంద్ర యాదవ్ మరోసారి మంత్రి పెద్దిరెడ్డిపై, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన పర్యావసనాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కుల ప్రాతిపదికన యాదవులకు జగన్ ప్రభుత్వం సామాజికంగా, రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతనిస్తోందనీ, యాదవులు జగన్ వెంటే ఉంటారని స్పష్టం చేశారు. యాదవ సంఘం నాయకులు జమళ్ల శ్రీనివాసులు, కూనాటి రమణయ్య, సురేంద్ర, గోపాల్, భూషణం, బాలు, పాడి చంద్ర పాల్గొన్నారు.

తుపాన్ నష్టం గుర్తించండి : ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి -బాలాయపల్లి: మాండూస్ తుపాన్ వల్ల నష్టాన్ని గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి, ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ సత్యనారాయణ పేర్కొన్నారు. బాలాయపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మాండోస్ తుపాన్ ముందస్తు జాగ్రత్తలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేకమైన చర్య చేపట్టాలని వైద్యాధికారికి ఆదేశించారు. ఇక విద్యుత్ శాఖ ఎప్పటికప్పుడు ఆయా పరిధిలో ఉన్న వారి సిబ్బందిని హెచ్చరించి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తుఫాన్ ఆగిన వెంటనే మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని చెప్పారు. పంట నష్టం ఆస్తి నష్టం జరిగి ఉంటే వాటిని గుర్తించి తమకు తెలియజే యాలన్నారు. ఈ కార్యక్రమంలో వినీల్ కుమార్, తహశీల్దార్ అజ్మతుల్లా ఖాన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బిఎన్‌కండ్రిగ:

మండలంలోని గ్రామపంచాయతీలోనూ తుఫాను ప్రభావం వలన ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు గాను నాగలగుంట ట్యాంక్ వద్ద గండి కొట్టేయడంతో దిగువ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం అందిన వెంటనే మండల తహశీల్దార్ చంద్రశేఖర్ నాయుడు హుటా హుటిన బయలుదేరి లోతట్టు గ్రామీణ ప్రాంత ప్రజలను పరామర్శించి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అంతేకాకుండా పల్లమాల పంచాయితీలోని సుద్ధమిట్ట గిరిజన కాలనీలో పర్యటించి నీట మునిగిన ప్రతి ఇంటికి 20 కిలోల బియ్యాన్ని పల్లమాల సర్పంచ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అంతేకాకుండా కంచన పుత్తూరు పంచాయతీలో పంట పొలం మొత్తం నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని రైతులు సంబంధిత అగ్రికల్చర్ అధికారిని భారతికి తెలుపుగా వెంటనే స్పందించి పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లమాల సర్పంచ్ గోపాల్ రెడ్డి, వీఆర్వోలు భాస్కర్, వెంకటేశ్వరరావు, రంగయ్య, అగ్రికల్చర్ అధికారిని భారతి పాల్గొన్నారు.

బాలాయపల్లి:

మాండూస్ తుపాన్ కారణంగా కైవల్యానది ఉద్రిక్త అధికంగా ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వినిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నిండలి, రామపూరం, కడగుంట గ్రామాలకు కైవల్యానది నీరు ఉద్రిక్తత వల్ల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. తొందరపడి ఎటువంటి ప్రయాణాలు చేయ వద్దని కోరారు. ఇక కొయ్యూరు చెరువు కట్ట దుస్థితి పరిశీలించారు. ఆయన వెంట మండల అధికారులు ఈవోపీఆర్డి మోహన్ రాజు, ఏఈ హౌసింగ్ వెంకటేశ్వర రావు, ఏ.ఇరిగేషన్, పంచాయతీ కార్యదర్శి ఈ రాజ్యలక్ష్మి అక్కడ ఉండి ప్రయాణికులను అక్కడ దాటనివ్వకుండా సురక్షితంగా వెనక వెళ్ళమని చెప్పారు.

పునఃప్రారంభానికి సిద్ధమైన ఫ్లై ఓవర్

ప్రజాశక్తి-గూడూరు : గూడూరులో అసంపూర్తిగా ఆగిపోయిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్‌ను ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు తీసుకొచ్చారు. విజయవాడ నుండి వచ్చిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మాధవి లత, ఆర్ అండ్ బి అధికారులు వైసీపీ నాయకులతో కలిసి గూడూరు ఫ్లై ఓవర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ముఖ్యమంత్రికి, ఆర్ అండ్ బి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

గిరిజనులకు బియ్యం అందజేత

ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ : మాండోస్ తుపాను కారణంగా మూడు రోజులగా కురుస్తున్న వర్షం వలన పల్లమాల గిరిజనులు అవస్థలు గమనించి సర్పంచి రాజగోపాల్ రెడ్డి మండల తహశీల్దార్ చంద్రశేఖర్ నాయుడుకు పరిస్థితి వివరించారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ చంద్రశేఖర్ నాయుడు గిరిజన యోగక్షేమాలు తెలుసుకొని గిరిజనులకు పల్లమాల సర్పంచ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ బియ్యం అందించారు. దీంతో గిరిజనులు సర్పంచికి కృతజ్ఞతలు తెలియజేశారు. అగ్రికల్చర్ ఆఫీసర్ భారతి, రెవెన్యూ సిబ్బంది పల్లమాల సర్పంచి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- నాయుడుపేట: నాయుడుపేట పట్టణ వైసీపీ సీనియర్ నాయకుడు రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నాయుడుపేట కెఎంఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాయుడుపేట సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్, పోలేరమ్మ ఆలయ ఛైర్మన్ గందవల్లి సిద్ధయ్య, నాయుడుపేట వైసీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు కటకం జయరామయ్య, వైసీపీ నాయకులు ఒట్టురు కిశోర్ యాదవ్, నాగిరెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఏపీ సీపీఎస్ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట జోరువానలో తడుస్తూ పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగి హక్కు అనే నినాదంతో మనోవేదన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సిపిఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రేగంటి దేవానంద్ మాట్లాడుతూ హామీలు ఇవ్వని రాష్ట్రాలలో కూడా సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పద్ధతులను అమలు చేస్తున్నారని, మన రాష్ట్రంలో సిపిఎస్ జిపిఎస్ అంటూ కాలం వెళ్ళదీస్తూ ఉద్యోగుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాము కొత్త డిమాండ్ ఏమి అడగడం లేదని సీఎం ఇచ్చిన హామీని (పాదయాత్రలో వారం రోజుల్లో పాత పెన్షన్ ఇస్తామని) నెరవేర్చమని అడుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శివకుమార్, కౌన్సిలర్ చెంగల్రాయులు, ట్రెజరర్ వెంకటయ్య, అడ్వైజర్ శ్రీనాథ్, లావణ్య, గంగిరెడ్డి అదనపు కార్యదర్శి సలీమ్, అల్లూరయ్య, నాగ రాజు, రాజశేఖర్, మునిశంకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు విశ్వనాథ్ మహిళా ప్రతినిదులు గజలక్ష్మి, మంజుల, విజయ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలి

ప్రజాశక్తి - గూడూరు రూరల్: విద్యార్థులు చిన్న తనం నుండి లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించే వరకు కష్టపడి చదువుకోవాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. శనివారం గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 30వ రాష్ట్ర స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన పలు ఎగ్జిబిట్లను పరిశీలించి వాటి వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య అనేది ఎంతో ముఖ్యమని విద్య ద్వారా ఎంతో కొంత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. ఏపి రాష్ట్ర శాస్త్ర-సాంకేతిక మండలి సెక్రటరీ అపర్ణ మాట్లాడుతూ పిల్లల్లో ఉండే సజనాత్మకతను పెంపొందించేందుకు ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి, ధనంజయ కళాశాల ఓం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్

ప్రజాశక్తి- బిఎన్‌కండ్రిగ, కేవిబిపురం, సత్యవేడు

గత రెండు రోజులుగా మాండోస్ తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతి జిల్లాలోని సముద్ర తీర ప్రాంత మండలాలు, సముద్రానికి దగ్గర మండలాలు, జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో కూడా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు పెట్టిన పంటలు, ముఖ్యంగా వేరుశనగ పంట, వరి, కూరగాయల పంటలు, వర్షాలకు తీవ్రంగా నష్టపోయారని, అలాంటి రైతులను ప్రభుత్వం గుర్తించి నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు కూడా నేలకు వరగడం వలన రైతులకు సంబంధించిన విద్యుత్తు పరికరాలను ప్రభుత్వం ఉచితంగా అందించాలని విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

తుపాను బాధితులకు తక్షణ సాయం అందించాలి

అధికారులకు గాలి భాను ప్రకాష్ విజ్ఞప్తి

పుత్తూరు టౌన్: తుపాను కారణంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు తక్షణ సాయం అందించి ఆదుకోవాలని, నీట మునిగిన ఇండ్ల ప్రజలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలని, పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గాలి భాను ప్రకాష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం తుపాను బాధిత ప్రాంతాలను సందర్శించారు. తడుకు ఎగువ గూళూరు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు బిల్వ వున్న ప్రాంతాన్ని, దెబ్బతిన్న వేరుశనగ, నువ్వుల పంటలను పరిశీలించారు. దెబ్బదిన్న ఇండ్లకి, మృతిచెందిన పశువులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచ్ వెంకటేష్, శంకర్, రఘులు వున్నారు.

నేడు జనరల్ సర్జరీ ఆరోగ్య శిబిరం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుచానూరు రోడ్డులోని లక్ష్మీపురం సర్కిల్‌లోని అపోలో క్లినిక్‌లో చెన్నై అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జనరల్ సర్జరీ ఆరోగ్య శిబిరం జరుగుననిన అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్, చెన్నై డిప్యూటీ మేనేజర్ పి.ధరణి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ జనరల్, లాపరోస్కోపిక్, మినీమల్లి నిపుణులు డాక్టర్ పి.విజయ్ కుమార్ డిసెంబర్ 11 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పేషెంట్లకు అందు బాటులో ఉంటారు. ఈ శిబిరా న్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తిరుపతి జిల్లా పుర ప్రజలకు తెలియజేశారు. అపాయింట్మెంట్స్, మరిన్ని వివరాల కోసం : 9176710004 నంబర్లను సంప్రదించాలన్నారు.

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT TIRUPATI

I.A.NO. 272/2020, O.S.NO. 187/2014

M.Kanthamma& others ...Petitioners/Plaintiffs

V/s

M.Eswaramma& others ..Respondents/Defendants

NOTICE TO RESPONDENTS NO.25,27 TO 30

R25) MukkuSanthilakshmi, D/o Mukku Seshaiah, Working as professor, veterinary university, Tirupati, Tirupati District.
R 27) Viswanadham, S/o not known,
R 28) Pradeepa, D/o Viswanadham,
R 29) Deepika, D/o Viswanadham,
R 30) Deepthi @ Honey, D/0 Viswanadham,
Respondent No. 27 to 30 residing at Yanamalapalli Village, PuttaparthiMandal, Ananthapur District.

Please take notice that the petitioners/plaintiffs filed the above suit for Partition& Permanent Injunction against you and same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 16.12.2022 at 10.30 a.m., failing which the matter will be decided exparte.

Hearing Date: 16.12.2022

AVULA PURUSHOTHAM

Advocate for petitioners/plaintiffs

Tirupati.

శ్రీ ఎల్లమ్మ దేవాలయం

ఊరందూరు (గ్రా), శ్రీకాళహస్తి (మం), తిరుపతి జిల్లా

e-Procurement Tender

NIT NO. P1/4475660/2021 Dt. 21.03.22

దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభపు తేది : 10.12.2022 ఉదయం 10.30 గంటల నుండి

బిడ్ డాక్యుమెంట్ ముగింపు తేది : 26.12.2022 సాయంత్రం 4.30 వరకు

వివరాలకు సంప్రదించండి : 8897524975

ఇట్లు

ధర్మకర్త

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT TIRUPATI

I.A.NO. 271/2020, O.S.NO. 187/2014

M.Kanthamma& others ...Petitioners/Plaintiffs

V/s

M.Eswaramma& others ..Respondents/Defendants

NOTICE TO RESPONDENTS NO.25,27 TO 30

R25) MukkuSanthilakshmi, D/o Mukku Seshaiah, Working as professor, veterinary university, Tirupati, Tirupati District.
R 27) Viswanadham, S/o not known,
R 28) Pradeepa, D/o Viswanadham,
R 29) Deepika, D/o Viswanadham,
R 30) Deepthi @ Honey, D/0 Viswanadham,
Respondent No. 27 to 30 residing at Yanamalapalli Village, PuttaparthiMandal, Ananthapur District.

Please take notice that the petitioners/plaintiffs filed the above suit for Partition& Permanent Injunction against you and same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 16.12.2022 at 10.30 a.m., failing which the matter will be decided exparte.

Hearing Date: 16.12.2022

AVULA PURUSHOTHAM

Advocate for petitioners/plaintiffs

Tirupati.

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT TIRUPATI

I.A.NO. 270/2020, O.S.NO. 187/2014

M.Kanthamma& others ...Petitioners/Plaintiffs

V/s

M.Eswaramma& others ..Respondents/Defendants

NOTICE TO RESPONDENTS NO.25,27 TO 30

R25) Mukku Santhilakshmi, D/o Mukku Seshaiah, Working as professor, veterinary university, Tirupati, Tirupati District.
R 27) Viswanadham, S/o not known,
R 28) Pradeepa, D/o Viswanadham,
R 29) Deepika, D/o Viswanadham,
R 30) Deepthi @ Honey, D/0 Viswanadham,
Respondent No. 27 to 30 residing at Yanamalapalli Village, PuttaparthiMandal, Ananthapur District.

Please take notice that the petitioners/plaintiffs filed the above suit for Partition& Permanent Injunction against you and same is posted for your appearance. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 16.12.2022 at 10.30 a.m., failing which the matter will be decided exparte.

Hearing Date: 16.12.2022

AVULA PURUSHOTHAM

Advocate for petitioners/plaintiffs

Tirupati.

గ్రామ పంచాయితీ కార్యాలయము - రణధీరపురం

టెండరు ప్రకటన

రె.క. నెం. 03/2022 తేది: 10-12-2022

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, రణధీరపురం గ్రామ పంచాయితీకి 2022-2023 సంవత్సరమునకు అనగా 01.12.2022 నుండి 31.03.2023 వరకు గ్రామ పంచాయితీకి అవసరమగు క్రింద కనీస వస్తువులను సరఫరా చేయుటకు షీల్డు టెండర్ల ద్వారా తేది. 19.12.2022 సోమవారం ఉదయం 10 గంటల నుండి 03.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లను హాజరైన టెండరుదారుల సమక్షమున 04.30 గంటలకు సదరు షీల్డు టెండర్లను తెరవబడును. టెండరు నందు పాల్గొను వారు ధరావత్తులను బ్యాంకరు చెక్కు, డి.డి. ద్వారా (SBI Bank) పొంది అందజేయవలయును. సదరు టెండర్లను పాక్షికముగా, పూర్తిగా వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ కార్యదర్శికి పూర్తిగా అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా చేయవలసిన వాటి వివరములు	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1.	ప్రజారోగ్య పరికరములు సరఫరా చేయుట	5000-00
2.	రక్షిత మంచినీటి సరఫరా పరికరములు సరఫరా చేయుట	5000-00
3.	స్టేషనరీ పరికరములు సరఫరా చేయుట	1000-00
4.	గ్రామ పంచాయితీ యొక్క నీటి సరఫరా మోటార్లు, స్టార్టర్లు రివైండింగ్ మరియు రిపేరుచేయుట మరియు మోటారు దించుటకు బయటకు తీయుట చేయుట	2000-00
5.	వీధిలైట్లు రిపేరు చేసి అమర్చుట మరియు వీధి లైట్లు ఉదయము ఆఫ్ మరియు సాయంత్రం ఆన్ చేయుట ఎలక్ట్రీషియన్ బాధ్యత (నెల ఒకటికి)	1000-00
6.	గ్రామ పంచాయితీ సిబ్బందిలకు యూనిఫారం, చెప్పులు, నూనె మరియు సబ్బులు సప్లై చేయుట	2000-00
7.	గ్రామ పంచాయితీ నందు వున్న పాత ఇనుప సామాన్లు మరియు పాత వార్తపత్రికలు వేలం	1000-00
8.	యూనిఫారం కుట్టుట	1000-00

షరతులు: 1. షెడ్యూలు ఫారము ఖరీదు రూ. 500/- లు, 2. టెండరు షెడ్యూలు ఫారములు తేది: 17.12.2022 శనివారం సాయంత్రం 5.00 గంటల వరకు పొందవలెను. 3. టెండర్లు రేట్లు మార్కెట్ రేట్లకు లోబడి అనగా MRP రేట్లకు లోబడి యుండవలయును. అధిక రేట్లను కోడ్ చేసిన యెడల టెండరును రద్దు చేయబడును. 4. ISI ముద్రగల నాణ్యమైన సామాగ్రిలు మాత్రమే సప్లై చేయవలెను. 5. GST రిజిస్ట్రేషన్, Income Tax రిటర్న్, సేల్స్ టాక్స్ క్లియరెన్స్, వ్యాట్ వివరములను / మరియు ఆధార్ కార్డు జతపరచవలెను. 6. గ్రామ పంచాయితీ ఆర్థిక పరిస్థితిని బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీ జి. రాజేష్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, రణధీరపురం

సం/- శ్రీమతి పి. లీలావతి, సర్పంచ్, రణధీరపురం గ్రామ పంచాయితీ

గ్రామ పంచాయితీ కార్యాలయము - సప్తగిరి కాలనీ

టెండరు ప్రకటన

రె.క. నెం. 01/2022 తేది: 10-12-2022

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, సప్తగిరి కాలనీ గ్రామ పంచాయితీకి 2022-2023 సంవత్సరమునకు అనగా 01.12.2022 నుండి 31.03.2023 వరకు గ్రామ పంచాయితీకి అవసరమగు క్రింద కనీస వస్తువులను సరఫరా చేయుటకు షీల్డు టెండర్ల ద్వారా తేది. 19.12.2022 సోమవారం ఉదయం 10 గంటల నుండి 03.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లను హాజరైన టెండరుదారుల సమక్షమున 04.30 గంటలకు సదరు షీల్డు టెండర్లను తెరవబడును. టెండరు నందు పాల్గొను వారు ధరావత్తులను బ్యాంకరు చెక్కు, డి.డి. ద్వారా (SBI Bank) పొంది అందజేయవలయును. సదరు టెండర్లను పాక్షికముగా, పూర్తిగా వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ కార్యదర్శికి పూర్తిగా అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా చేయవలసిన వాటి వివరములు	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1.	ప్రజారోగ్య పరికరములు సరఫరా చేయుట	5000-00
2.	రక్షిత మంచినీటి సరఫరా పరికరములు సరఫరా చేయుట	5000-00
3.	స్టేషనరీ పరికరములు సరఫరా చేయుట	1000-00
4.	గ్రామ పంచాయితీ యొక్క నీటి సరఫరా మోటార్లు, స్టార్టర్లు రివైండింగ్ మరియు రిపేరు చేయుట మరియు మోటారు దించుటకు బయటకు తీయుట చేయుట	2000-00
5.	వీధిలైట్లు రిపేరు చేసి అమర్చుట మరియు వీధి లైట్లు ఉదయము ఆఫ్ మరియు సాయంత్రం ఆన్ చేయుట ఎలక్ట్రీషియన్ బాధ్యత (నెల ఒకటికి)	1000-00
6.	గ్రామ పంచాయితీ సిబ్బందిలకు యూనిఫారం, చెప్పులు, నూనె మరియు సబ్బులు సప్లై చేయుట	2000-00
7.	గ్రామ పంచాయితీ నందు వున్న పాత ఇనుప సామాన్లు మరియు పాత వార్తపత్రికలు వేలం	1000-00
8.	యూనిఫారం కుట్టుట	1000-00

షరతులు: 1. షెడ్యూలు ఫారము ఖరీదు రూ. 500/- లు, 2. టెండరు షెడ్యూలు ఫారములు తేది: 17.12.2022 శనివారం సాయంత్రం 5.00 గంటల వరకు పొందవలెను. 3. టెండర్లు రేట్లు మార్కెట్ రేట్లకు లోబడి అనగా MRP రేట్లకు లోబడి యుండవలయును. అధిక రేట్లను కోడ్ చేసిన యెడల టెండరును రద్దు చేయబడును. 4. ISI ముద్రగల నాణ్యమైన సామాగ్రిలు మాత్రమే సప్లై చేయవలెను. 5. GST రిజిస్ట్రేషన్, Income Tax రిటర్న్, సేల్స్ టాక్స్ క్లియరెన్స్, వ్యాట్ వివరములను / మరియు ఆధార్ కార్డు జతపరచవలెను. 6. గ్రామ పంచాయితీ ఆర్థిక పరిస్థితిని బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీ జి. రాజేష్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, రణధీరపురం

సం/- శ్రీమతి కె.యస్. నాగభూషణమ్మ, సర్పంచ్, సప్తగిరి కాలనీ గ్రామ పంచాయితీ